# మనసు

నాగభూషణం ఆంధ్రవేదుల



చేతిలోకి అరవై రూపాయ లొచ్చేటప్పటికి చాలాకాలం నుండి పాపారావు మనసులో దాగున్న కోరిక ఒక్కసారిగా విజృంభించింది నరాలు జివ్వుమన్నాయ్ ఒళ్ళంతా దిమ్మి రెక్కింది మనస్సు మత్తుగా మూల్గింది. వెన్నెముకలో జలదరింపు గుండెలో పులకరింపు మనసుని ఉత్తేజపరచే ఉత్సాహం హృదయాన్ని కంపింపజేసే ఉద్రేకం

అస్సలు — పీయూసీ చదివే రోజుల్లో నలభై రూపాయలతో తాను కొనుక్కున్న చీకటి సుఖాన్ని గురించి రూమ్మేట్ వర్ణిస్తుంటే పాపారావ్‌కి మనసూరింది తానూ ఆ సౌఖ్యాన్ని కొనాలనే నిర్ణయాని కొచ్చాడు ఆ క్షణంలోనే. నెల నెలా పంపిన డబ్బుకు అణా పైసలతో లెఖ్ఖడిగితే తండ్రి మూలంగా ఆరేళ్ళ కాలేజీ జీవితంలోనూ ఆ అవకాశమే కలగలేదు ఆ మధురమైన కోరికను మనసులోనే పదిలంగా దాచుకొన్నాడు పాపారావ్.

ఉద్యోగం దొక్కాక నెల నెలా జీతం చేతికిచిక్కుతుందని. తన ఖర్చులకు పోను చాలా డబ్బు మిగులుతుందని, ఆ డబ్బుతో 'ఎంచక్కా' తన కోరికను తీర్చుకోవచ్చని పాపారావ్ చాలా రోజులు కలలు కన్నాడు అందుకే ఉద్యోగం వచ్చాక చాలా రోజుల వరకు బ్రహ్మచారిగానే వుండాలని తీర్మానించుకున్నాడు.

కాని తనని పచ్చబొట్లతో చూడాలని నాయనమ్మ ప్రాణం కొట్టుకలాడటం వల్లనూ, ఇహలోకంలోనూ, పరలోకంలోనూ ఆమె ఆత్మను శాంతింపజేయాలని తన తండ్రి సంకల్పించటం వల్లనూ ఉద్యోగం రాకుండానే ఓ యింటి వాడయాడు పాపారావ్ తండ్రి హోదా వచ్చాకనే పాపారావ్‌కి వుద్యోగం వచ్చింది

యమ్మే పాసయినా భాగ్యనగరంలో ఎల్డీసీ గుమాస్తాగా చేరిన పాపారావు ఆ నగరంలోని చాలా మందిలా కుషీగా కులాసాగా కాలం గడిపే భాగ్యానికి మాత్రం నోచుకోలేక పోయాడు. తనకొచ్చే జీతం తన కొడుకుకి వచ్చే రోగాలకు, యింటి ఖర్చులకు సరిపోవటమే లేదు సరిగ్గా

మొదటి తేదీ వచ్చేటప్పటికి అప్పిచ్చినవాళ్ళు యమదూతల్లా వచ్చి ఆఫీసు గేటు దగ్గర కాపలకాచి తన జేబులోని డబ్బుని గద్దల్లా తన్నుకుపోవటం పరిపాటయి పోయింది జీతం వచ్చిందనే సంతోషాన్ని, తన వద్దా డబ్బుందనే సంతృప్తిని భస్మం చేసే పరమ కిరాతకుల్లా కనిపించసాగారు వాళ్ళు పాపారావ్‌కి అందుకే ఈ మధ్య జీతం అందిన రోజు పనిలేకపోయినా చీకటి పడే వరకూ నోట్లను చూస్తూ తన్మయత్వంతో ఆఫీసులోనే గడిపేస్తున్నాడు పాపారావ్.

గతం గుర్తు కొచ్చేటప్పటికి పాపారావ్ గుండె ఝల్లుమంది. ఉద్రేకం స్థానాన్ని ఉద్వేగం ఆక్రమించుకుంది. గుండెలో ఆరాటం మొదలయింది. కోరిక పాపారావ్‌ని ఓడించింది వచ్చిన అవకాశాన్ని జారవిడుచుకుంటే మళ్ళీ జన్మలో ఈ అవకాశం రాదని పాపారావ్‌కి బాగా తెలుసు మనసు తహ తహలాడింది. పాపారావే కోరికయాడు

పాపారావ్ రోడ్డు ప్రక్కనున్న 'హెయిర్ కటింగ్ సెలూన్'కి నడిచాడు గోడలకు బిగించి వున్న నిలువుటద్దాలలో తన ప్రతిబింబాన్ని వివిధ కోణాల్లో చూసుకున్నాడు జుట్టు చిందరవందరగా పడివుంది ముఖం జిడ్డు కారుతున్నది గడ్డాన్ని అరచేత్తో తడుముకున్నాడు గరుగ్గా తగిలింది. కుషన్ ఛెయిర్‌లో కూర్చున్నాడు హుందాగా తన గడ్డాన్ని నున్నగా గీసి, ముఖానికి పౌడరు పట్టించి తలకు వాసన నూనె మర్దించిన వాడి చేతిలో రూపాయి నోటు కుక్కి ఈల వేసుకుంటూ రోడ్డుమీదకి చేరాడు పాపారావ్ హుషారుగా

చిరుగాలి సుతారంగా జారిపోతున్నది. వీధి దీపాలు మగతగా జోగుతున్నాయి. వెచ్చని వూహలు పాపారావు మనసులో ఊయల లూగుతున్నాయ్

మెయిన్ రోడ్డు దాటాడు కొన్ని సందులు తిరిగాడు. మరీ ఇరుగ్గా వున్న ఆ వీధిలోకి చేరాడు తన మిత్రులు అప్పుడప్పుడూ చెప్పుకునే మాటల్ని బట్టి ఈ వీధి ఆ వీధేనన్న నిర్ధారణ కొచ్చాడు పాపారావ్ చీకటి చిక్కగా వుంది. ఇళ్ళలోనుండి వచ్చి రోడ్డు మీద పరచుకున్న వెలుగు నల్లని గుడ్డ మీద తెల్లటి చారల్లా వుంది పాపారావ్ అడుగులు తడబడుతున్నాయ్, గుండె బరువుగా వుంది నుదుటి మీద చిరు చెమట పడుతున్నది. వెన్నెముకలో నుండి వణుకు ప్రారంభమయింది రెండు చేతుల్ని ప్యాంట్ జేబుల్లో కుక్కుకొని వణుకును ఆపడానికి వ్యర్థప్రయత్నం చేస్తున్నాడు పాపారావ్ ఆరోడ్డులో అటూ యిటూ నాలుగు సార్లు పచార్లు చేశాడు పాపారావ్. ఏ గడపలో అడుగు పెడితే ఏమవుతుందో నన్నభీతి, ఎవర్ని అడగాలో తెలియని పరిస్థితి. తిరిగి వెళ్ళిపోవాలనిపించింది పాపారావ్‌కి. మదిలోని కోరిక కళ్ళెం

(మిగతా 49 వ పేజీలో)

# మం సు రం

[32 వ పేజీ తరువాయి]

వేసింది. భయం భయంగా పక్కలకు చూస్తూ అడుగులో అడుగువేసుకుంటూ నడుస్తున్నాడు పాపారావ్.

"లోనికి రా బాబూ" ముసలమ్మ మాటవిన్న పాపారావ్‌కి అడుగు ముందుకి పడలేదు. ఆమెకేసి సంశయంగా చూస్తూ అక్కడే నిలబడిపోయాడు. పాపారావ్ పరిస్థితిని అర్థంచేసుకొన్న ముసలిది ముసి ముసి నవ్వులు నవ్వుతూ"... రా బాబూ" అంది ఆప్యాయత ఒలక బోస్తూ.

పాపారావ్ రెండు వైపులా చూసి దాపులో ఎవరూ లేక పోవటంతో గబగబా ముసలిదాని వెంట లోనికి పోయాడు.

"అమ్మాయ్! సుజాతా!" పెద్దగా కేకేసింది ముసలిది

పిల్ల తెమ్మెరలా తేలిపోతూ వచ్చి చిలిపిగా చిరునవ్వు చిందిస్తూ కవ్వింపుగా పాపారావ్ ముఖం లోకి చూస్తూ వయ్యారంగా గుమ్మం పక్కగా నిలబడింది ఓ చక్కనిది. ఆమె చూపులోని వెచ్చదనానికి పాపారావ్ మనసు కాగిపోయింది. ఆశతో నిండిన చూపులతో ఆమెను కైపుగా చూస్తున్న పాపారావ్ 'నచ్చిందా' అన్న ముసలిదాని గొంతు విని సమాధానం చెప్పటానికి గొంతు సవరించు కున్నాడు. నోటిలో తడి ఆరిపోయింది. మాట పెగిలి రాలేదు. తల ఆడించాడు. పాపారావ్ అవస్థ చూసి సుజాత తియ్యగా నవ్వుకొంది.

"జాగ్రత్త" యువతిని వుద్దేశించి అంది. ముసలిది బయటకు తప్పుకొంది.

"రండి."

పాపారావ్ మంత్ర ముగ్ధుడిలా ఆమెను అనుసరించాడు.

"కూర్చోండి"ఆమె కంఠంలోని మాధుర్యాన్ని గ్రహించిన పాపారావ్ మనసు, ఆ మాట వినలేక పోయింది. అలానే నిలబడి గదిని పరిశీలిస్తున్నాడు గదిలోని అర్ధనగ్న చిత్రాలు, అత్తరు సువాసనలు, అగరు వత్తుల పరిమళాలు పాపారావ్‌ని మరో లోకంలోకి తీసుకపోయాయి.

"అలా నిలబడి పోయారేం?" ఎడం చేతిని చెంపకు చేర్చి కులాసాగా నవ్వింది సుజాత. పాపారావ్ కనురెప్పలు టపటప లాడాయ్.మంచం మీద వదిగి కూర్చున్నాడు.

"మీరూ కూర్చోండి ...... నిలబట్టం..." పాపారావ్ ఎలాగో ఈ మాటలు అనగలిగాడు. లోతయిన బావిలోనుండి వచ్చినట్లున్నాయ్ మాటలు. గొంతు సవరించుకున్నాడు.

"మీ కిది కొత్త కదూ?" పాపారావ్ ముఖం లోకి సూటిగా చూస్తూ ప్రశ్నించింది సుజాత.

"అబ్బే...లే...లేదు." కంగారును అణచుకో టానికి ప్రయత్నించాడు పాపారావ్.

ఆమె కళ్ళతో నవ్వింది.

అతడు నాలుకతో పెదవులు తడుపుకున్నాడు.

"మీకే ఆఫీసులో పని?" ఊహించని ప్రశ్నవిన్న పాపారావ్ తడబడ్డాడు. గుమస్తాలంటే అందరికీ చులకనే! తాను గుమస్తానని తెలిస్తే ఆమె ప్రవర్తన మరో విధంగా వుంటుంది. తాను కలలు కంది, అనుభవించాలని ఉవ్విళ్ళూరింది విలువైన శృంగారం కోసం.

"ఉద్యోగం చెయ్యాల్సిన అవసరం నాకేంలేదు. ఉన్న పొలాన్ని సేద్యం చేయిస్తూ వూళ్ళో వుంటున్నా." తానంత పచ్చి అబద్ధాన్ని యింత నిస్సంకోచంగా చెప్పగలడని పాపారావ్‌కి అప్పుడే తెలిసొచ్చింది. తన సమయస్ఫూర్తిని తనే మెచ్చుకున్నాడు మనసులోనే.

ఆమె నిండుగా నవ్వింది. వింతగా అతనికేసి చూసింది కనుబొమ్మ లెగరేస్తూ.పాపారావ్ ఆమెను గమనిస్తున్నాడు.

"రైలు ప్రయాణం. మంచి గుడ్డలు పాడవు తాయని యివి తొడుక్కున్నా. రైల్లో నా సూట్ కేస్ ఎవరో కొట్టేశారు. అందులో నా గుడ్డలు..." తాను ధరించిన మాసిన గుడ్డలను చూసి తనను తక్కువగా అంచనా వేస్తుందనే వుద్దేశంతో సంజాయిషీ చెప్పుకున్నాడు పాపారావ్.

ఆమె ఫక్కున నవ్వింది. అతడు గుటకలు మింగాడు. అరచేత్తో నుదురు తుడుచుకున్నాడు. ఆ తర్వాత గడ్డం తడుముకున్నాడు. అతని మెదడులో ఓ ఆలోచన మెదిలింది. తన దగ్గరున్న డబ్బు విలువ ఆమె కెలా తెలుస్తుంది. తన గుడ్డల్ని చూసి తనని విలువ కడుతుంది. తక్కున జేబులోని పైకంతీసి ఆమె చేతిలో పెట్టాడు గోడ వైపు చూస్తూ. పై పంటితో క్రిందిపెదవి నొక్కుతున్నాడు.

ఆమె పైకం లెఖ్ఖపెట్టింది.

"......దాదాపు అరవై..."

"...చాలవా మీకు " ఉక్రోషం వచ్చింది పాపారావ్‌కు. నిస్సహాయంగా ఒక చేత్తో మరో చేతిని నలుపుకుంటున్నాడు. ఆమె కళ్ళు మెరిగాయి.

"మీకిది మొదటి సారి కదూ?"

"లేదు... ఎందుకనుకుంటున్నారు అలా?"

"లేకపోతే పడుపు వృత్తిలోనున్న మమ్మల్నెవరూ అంత గౌరవంగా పిలవరు..." నేల కేసి చూస్తూ చెప్పింది సుజాత.

"దానిదేముంది. మనసుల్ని బట్టి వుంటుంది."

పాపారావ్‌కి ఆమె మీద పట్టరాని కోపం వస్తున్నది. మాటలతో కాలం వెళ్ళబుచ్చటానికి ప్రయత్నిస్తుందనిపించింది పాపారావ్‌కి. రెండు నిముషాలు మవునంగా జరిగిపోయాయి. సహనం సన్నగిల్లింది పాపారావ్‌లో. కోరిక తొందర పెట్టింది.

"ఇలా కూర్చో" పాపారావ్ పక్కకు జరిగాడు.

"ఇప్పుడే వస్తా"నంటూ ఆమె లోపలి గదిలోకి పోయింది.

పాపారావ్ జరగబోయే మధుర క్షణాలను గురించి అంతకన్నా మధురంగా ఊహించుకుంటున్నాడు.

• • •

సుజాత గాలి దుమారంలా దూసుకవచ్చింది. ఆమె కళ్ళు అగ్నిగోళాల్లా వున్నాయ్. పాపారావ్ వూహలు అల్లకల్లోలమయాయి. మనసు కంపించింది. ప్రశ్నార్థకంగా ఆమెకేసి చూశాడు.

"మీ భార్యపేరు సరస్వతి కదూ?" తీవ్రంగా వుంది కంఠం.

"ఆఁ అవును... మీకెలా తెలుసు" అసంకల్పితంగా అన్నాడు పాపారావ్. మరు నిముషంలోనే తమాయించుకుని "నో...నో..." అన్నాడు.

"మీ భార్య జబ్బుతో వుంది కదూ?"

"భార్య...జబ్బు...వాట్..మీరు ఏం మాట్లాడుతున్నారో నా కర్థం కావటంలేదు." గంభీరంగా చెప్పాననుకున్నాడు పాపారావ్.

"ఇంకా నటించకండి. మీ ఆత్మను మీరు మభ్యపెట్టుకోకండి. ఇదిగో...డాక్టరు వ్రాసిచ్చిన మందుల చీటి...అలా విస్తుపోతారేం...డబ్బుతో బాటు నా చేతికిచ్చారు. భార్య జబ్బుతో బాధపడుతుంటే మీరిలా క్షణికానందంకోసం రావటం..."

పాపారావ్ లేచి నిలబడ్డాడు. మందుల కాగితాన్ని డబ్బుని పాపారావ్ చేతిలో పెట్టింది సుజాత.

"ఏమండీ మీరు మందులు కొనలేదు కదూ?" ప్రాథేయ పడుతున్నట్టు అడిగింది సుజాత.

తలెత్తి ఆమె ముఖంలోకి చూశాడు పాపారావ్. ప్రశాంతంగా వున్న ఆ ముఖాన్ని చూస్తూ అబద్ధం చెప్పలేకపోయాడు.

"లేదు..." అంతకన్నా మరో మాట నోరు పెగిలి రాలేదు

"మగవారిలో బలహీనత...అందులోనూ ఆడవాళ్ళ విషయంలో..ఎంత ఉధృతంగా వుంటుందో చూడండి. మెరిసేదంతా బంగారమని భ్రమించి, వాటిలో లేనిమాధుర్యాన్ని గ్రోలాలని కలలుకంటూ జీవితంలో మోసపోయేవారు చాలామంది. భార్యనా స్థితిలో వదిలి మీరు రావటం నా కాశ్చర్యంగా వుంది."

పాపారావ్‌కి తలకొట్టేసి నట్టయింది. అక్కడి నుండి బయటకు పరిగెత్తాలని పించింది. తనకా నిముషంలో ఆలోచనా శక్తి నశించినా భావం కలిగించింది.

సుజాత తీవ్రంగా ఆలోచిస్తున్నది. పేలవంగా నవ్వింది."ఎంతో ఆశగా వచ్చారు మీరు కావాలను కుంటున్న సుఖాన్ని అనుభవించండి. కాని... ఆ డబ్బుని మాత్రం ఆ పవిత్రస్త్రీకి ఖర్చుపెట్టండి."

పాపారావ్‌కి ఇనుప గొడ్డలితో తన తలమీద బాదినట్లయింది, గుండెను నిలువునా కోసినట్లని పించింది "సుజాతా..." బిగ్గరగా అరచాడు. "నో...నో..." పళ్ళు బిగించాడు.

"మీ కోరిక తీర లేదని మీ రశాంతితో బాధపడరు కదూ?"

పాపారావ్ మళ్ళీ ఆమె ముఖంలోకి చూశాడు. ఆమె ఆ పాప కూపంలో ఎందుకుందో? నిర్మలమయిన మనసు, ఉదాత్తమయిన వ్యక్తిత్వం... అదే ఆమె నడిగాడు.

ఆమె కన్నీళ్ళు తుడుచు కొంది.

"మగవారి మాయలో పడినందుకు ఫలితం.

# వింతలు - విశేషాలు

## తెలివితక్కువ దొంగ తనం...

ఈమధ్య ఫిలడెల్ఫియా బాంక్‌లో ఓ వింతసంఘటన జరిగింది. ఓ యువకుడు సరాసరి కాషియర్ దగ్గరకు వెళ్లి, ఓ చీటీ అందించాడట. అందులో, నోరెత్తకుండా చెప్పింది చేయి. బాగ్‌లో 20 వేల డాలర్లు పెట్టు. నా దగ్గిర టైమ్ బాంబ్ వుంది. అది పేలడానికి ఇంకా 9 సెకండ్లు వుంది జాగ్రత్త! అని వుందట. కాషియర్ అదిచదివి, ఏమిచేయడానికి పాలుపోక మూర్ఛపోయాడట. ఈ అనుకోని సంఘటనతో కంగారుపడిపోయి ఆ యువకుడు వెంటనే మాయం అయిపోయాడట. రెండు గంటల తరువాత అతనిని పోలీసులు అతని ఇంటిదగ్గరే అరెస్టుచేశారట. ఈ యువకుడికి తొందర ఎక్కువ. హడావుడిలో బాంక్‌లో ఆ చీటీవది లేసి వచ్చాడు. అదొక టెలిఫోన్ బిల్లు. ఆ బిల్లులో ఇతగాడిపేరు, చిరునామా వుందట. ఆ బిల్లు వెనకాల అతను ఆ బెదిరింపు ఉత్తరం రాశాడు. ఇలాగ అట్టేమంది చిరునామాలతో బెదిరింపు ఉత్తరాలు రాయరు అని ఓ డిటెక్టివ్ సెలవిచ్చాడు.

---

పెద్దవారిమాటలు వినక ఒకరిని నమ్మి జీవితంలో తొందరపాటుతో చేసుకొన్న నిర్ణయానికి తగిన శిక్ష. గతాన్ని గుర్తుచేయ్యకండి" ఆమె విలవిలా ఏడ్చింది.

"క్షమించండి... బాధపెట్టాను... మీరు... మీరు శాపగ్రస్తులయిన దేవతలు..." పెద్ద పెద్ద అంగలతో బయటకు నడిచాడు పాపారావ్.

తృప్తిగా గుండెల నిండుగా గాలిపీల్చుకొంది సుజాత.

అప్పుడే పోతున్న పాపారావ్‌ని చూసి నోటిమీద చేయివేసుకొని సుజాతను తిట్టుకుంటూ లోనికి పోయింది ముసలిది.

* * *

"లలితా..." చిరుగుల చాపమీద అతుకుల దుప్పటి కప్పుకొని విలవిస్తూ పడుకొన్న లలిత భర్త గొంతువిని కళ్ళు విప్పి చూసింది. పాపారావ్ ఆమె పక్కనే చతికిలబడి మునివేళ్ళతో ఆమె కన్నీరు తుడిచాడు, ప్రేమగా తలనిమిరాడు.

"ఏమండీ నాకీ మందూ మాకూ వద్దూ... నా మాట వినండి. మీ చేత్తొకట్టిన ఆ పవిత్ర తాళిని నా మెడలో వుండనివ్వండి... అది అమ్మి తెచ్చే మందులు నా ప్రాణాలు తీస్తాయే గాని నన్ను బ్రతికించలేవు. చెప్పండి...మీరు లాక్కుపోయిన నా తాళి అమ్మలేదు కదూ!" ఆశగా భర్త ముఖంలోకి చూసింది.

"లేదు లలితా! మార్వాడివద్ద కుదువపెట్టాను. ఇదిగో మందులు... నా రక్తం ధారపోసయినా నిన్ను బ్రతికించుకుంటా. ఇప్పుడే వెళ్ళి మంగళసూత్రం తెస్తా ఎలాగయినా" భార్య పిలుస్తున్నా వినిపించుకోకుండా రోడ్డు మీదికి పరుగెత్తాడు పాపారావ్.

★

## ఆకాశాన్నంటుతున్న ధరలు

ఆర్థిక సహకారం, అభివృద్ధిసంస్థ (ఓ. ఇ. సి. డి.) విడుదలచేసిన 1972 సంవత్సరపు గణాంక వివరాలప్రకారం, బ్రిటన్‌లో ధరలు 11.8 శాతం, పోర్చుగీసులో 11.1 శాతం, ఇటలీలో 10.3 శాతం ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీలో 8.9 శాతం, ఆస్ట్రియా, స్విట్జర్లాండ్ లో 6 శాతం పెరిగాయి. గతసంవత్సరంలో పశ్చిమజర్మనీలో నిత్యావసరాల వస్తువుల ధరలు పెరిగినంతగా, ఎన్నడూలేదు. మాంసం 16.5 శాతం. బంగాళాదుంపలు 36.7 శాతం, పళ్లు 20.1 శాతం, రైల్వే ఛార్జీలు 10 శాతం పెరిగాయట.

## దొంగలు చొరరాని బాంకులు

సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లో బ్యాంకుల దోపిడీలు అంతకంతకూ ఎక్కువై పోవడంలో బ్యాంకుల దోపిడీలు జరగకుండా కొత్తపద్ధతులు అవలంబించవలసి వస్తోంది. బాంక్ భవనాలను కొత్తతరహాలో రూపొందించడం ఈ కొత్తపద్ధతుల్లో ఒకటి. అమెరికారిజర్వు బాంక్ మిన్నిపోలీస్‌లో అటువంటి బాంకు నొకదానిని నిర్మిస్తోంది. సస్పెన్షన్ బ్రిడ్జి సూత్రంపై ఈ భవనం నిర్మింపబడుతోందట. 11 వ అంతస్తు అంతా ఉక్కుతో నిర్మింపబడుతుంది. దీనికి రెండు సపోర్టులు వుంటాయి. ఈ సపోర్టులు మినహా, కింద అంతస్థులతో దీనికివున్న సంబంధం అల్లా ఆరు లిఫ్టులలో ఒక ఎలివేటర్ షాఫ్టు ఈ లిఫ్టులు భవనపు గోడలకు మూడు మీటర్ల దూరంగా వుంటాయి. ఒకఫ్లోర్‌కి మరొకఫ్లోర్‌కి సంబంధంలేకుండా. మెట్లు నిర్మించబడుతున్నాయి. భవనముఖద్వారం నుంచి దాడులు జరగకుండా మెట్లు అవి భూగర్భంలో నిర్మించారట. వీటన్నిటిమూలంగా బాంకులకు దొంగలు బెడద వుండదని భావిస్తున్నారట. అటువంటి భవనాలను నిర్మించడానికి పెద్ద ఎక్కువ ఖర్చు కాదని తెలుస్తోంది.

## క్రమశిక్షణ

సైనికాధికారి నగ్నంగా ఎదురైతే సైనికుడు ఏమిచేయాలి? దక్షిణ వియత్నాంలో టాన్‌సన్ హట్ అమెరికన్ విమానస్థావరంలో ఇలాంటి అనుమానాలు ఎన్నో వస్తున్నాయట. చివరకు కమాండింగ్ ఆఫీసర్ ఓ ఉత్తరువు జారీచేశాడట. సైనికుడు తాను నగ్నంగావున్నా. ఆఫీసర్ నగ్నంగా ఎదురుపడినా సెల్యూట్ చేయాల్సిందేనని!

★